# 2

# వాక్య భాగంలో ఉన్న నిర్మాణమును అధ్యయనం చేయడం

బైబిలును అర్థం చేసకోవడంలో ఉండే పెద్ద ఆటంకములలో ఒకటి ఏమంటే అందులోని వాక్యంలోని వచనాలను విడదీయడం, ప్రత్యేకించి, ఒక్కొక్క వచనం వేరువేరు అనుచ్ఛేదంగా ముద్రించినప్పుడు వచనాల రూపంలో ఉండడంవలన గుర్తించుటకు, చూడడానికి, కంఠస్థం చేయడానికి సులభంగా ఉన్నాగాని, వ్యాఖ్యాన కర్తను యిబ్బందిలో ఉంచుతుంది. వాక్య భాగపు ఆలోచన అంతటితో ముగిసినట్లు, కొనసాగింపు లేకుండగ ఉన్నట్లు ఉంటుంది. వాక్య భాగంలో మానవులచేత ఏర్పరచబడినవి అవి.

వాక్యభాగమును వచనం తరువాత వచనంగా చదవడంకంటే, గ్రంథకర్త దానిని వ్రాసిన విధంగా, తన ఆలోచనలను పేర్కొన్న విధంగానే చదవడం ఉపయుక్తంగా ఉంటుంది. ఒక వాక్య భాగం యొక్క నిర్మాణాన్ని కనుగొనే విధంగా ఈ పాఠం తయారు చేయబడింది.

ఒక గ్రంథం యొక్క అంశం, ఉద్దేశం, సందేశమును మాత్రమే మనం గ్రహించకుండా (పాఠము 1), (1) ఆ గ్రంథం యొక్క మొత్త నిర్మాణము మరియు (2) ఆ గ్రంథంలో కనబడే వాక్య నిర్మాణమును కూడా మనం చూడాలి. తన ఉద్దేశమును నెరవేర్చుటకు గ్రంథకర్త తన వాక్యమును ఎలా నిర్మించాడు?

లేఖనములను అర్థం చేసుకొనునప్పుడు వాటి నిర్మాణమును చూడవలసిన ఆవశ్యకత ఉందా? వ్రాయడం అనేది క్రమముతో కూడిన పని. సమాచారం ఇవ్వడానికి ఒప్పించుటకు, తెలియజేయడానికి వ్రాయునప్పుడు గ్రంథకర్త తన ఇష్టానుసారం తనకు తోచినది వ్రాయడు. అతడికి ఒక నిర్దిష్ట లక్ష్యం, ఉద్దేశం ఉంటంది. ఆ ఉద్దేశాన్ని నెరవేర్చేందుకు ఒక తార్కిక (మానసిక) విధానాన్ని అనుసరిస్తుంటాడు. గ్రంథకర్త తన క్రమము పాఠకునికి అర్థమయ్యేందుకు కొన్ని సూచనలను ఇస్తుంటాడు. ఇందుకు “అంతేగాకుండా,” “ఇంకా చెప్పాలంటే,” “మరోవైపు,” “కాబట్టి” వంటి పదాలను ఉపయోగిస్తుంటాడు. వ్రాస్తున్నప్పుడు ముఖ్యమైన విషయాలను తెలియజేయడానికి, పదాలను పునరుద్ధరించడం, వాక్యాలను నొక్కి చెప్పడం వంటివి చేస్తుంటాడు. మనం జాగ్రత్తగా చదివితే వ్రాయబడిన నిర్మాణంలో వీటిని పరిశీలించగలము.

ఇతర పుస్తకముల నిర్మాణ విషయంలో జరిగినది బైబిలు విషయంలోనూ జరుగుతుంది. బైబిలులోని ఒక గ్రంథంలో ఇయ్యబడిన వాక్య నిర్మాణాలను మనం గ్రహించగలిగితే, అవి ఆ గంథమును, అందులోని వాక్య భాగమును అర్థంచేసుకొనుటకు ఎంతో ఉపకరిస్తాయి.

బైబిలులోని ఒక గ్రంథంలో ఉండే నిర్మాణాలను మనం ఎలా గుర్తించగలము? వాక్య విభజన లేదా నిర్ధారణ కొరకు ఆ గ్రంథ సంబంధిత ఇతర ఉపకరణాలలో లభించే పరిచయములను చూడవచ్చు. అయితే, ఒక బైబిలు పుస్తక నిర్మాణం మరియు ఒక వాక్య భాగం యొక్క నిర్మాణమును చూడాలంటే అందుకు మనకు మనమే ఆ పుస్తకాన్ని చదవి

ఆ గ్రంథకర్త తన సందేశమును తెలియజేయుటకు మన నిమిత్తం ఉంచిన ఆధారాలను కనుగొనుట మంచి మార్గము సరియైన కృషి చేస్తే, ఇతర ఉపకరణాల సహాయం లేకుండగా, మనకు మనమే ఆ గ్రంథ నిర్మాణాన్ని గుర్తించగలము.

బైబిలు పుస్తకము నిర్మాణమును గుర్తించుటకు క్రింద కొన్ని ఉదాహరణలు ఇయ్యబడ్డాయి. రెండు రకాల "నిర్మాణాలు" ఇయ్యబడ్డాయి: ఆ పుస్తక మొత్త నిర్మాణం మరియు ఆ పుస్తకంలో కనబడే నిర్మాణాలు.

## పుస్తకపు నిర్మాణము

మొదటి రకము పుస్తకము యొక్క మొత్త "నిర్మాణము."

### "నిర్మాణ రహిత" పుస్తకములు

కొన్ని బైబిలు పుస్తకముల్లో గ్రహించదగ్గ స్థూల నిర్మాణం కనబడదు. పాత నిబంధనలో కీర్తనల గ్రంథము కొన్ని వేర్వేరు కీర్తనల సంగ్రహము; కానీ ఇది నిర్మింపబడిన రీతి ఆ కీర్తనల అర్థమును నిర్ణయించి ఉండదు. ఇదే విషయం సామెతల గ్రంథంలోనూ కనబడుతుంది. ఇది జ్ఞానవంతమైన మాటల సంగ్రహము. ఈ గ్రంథంలోని కొన్ని సామెతలు ఒకే రీతిలో ఇయ్యబడినా, ఒకే రకంగా కనబడుతున్నా, అవి ఒక నిర్మాణమును తెలిపిస్తున్నా అవి ఒకే అర్థమును ఇవ్వవు.

క్రొత్త నిబంధనలో, యాకోబు పత్రిక విభజనకు కష్టసాధ్యంగా ఉంటుంది. మొత్తంగా చూస్తే ఈ పత్రికలో ఒక అంశం కనబడుతుంది. కానీ ఆ అంశం ఎలా నిర్మాణాత్మకంగా ఉందో చూడడం కష్టంగా ఉంటుంది. అదేవిధంగా, 1 యోహాను పత్రిక కూడ స్పష్టంగా ఉండదు. ఈ పత్రికలో పదే పదే చెప్పిన విషయాన్ని చెప్పడం వలన ఇది తార్కిక నిర్మాణాన్ని ఇవ్వలేకపోతుంది.

### "నిర్మాణ సహిత" పుస్తకములు

మరోవైపు, కొంత ప్రయత్నం చేస్తే, కొన్ని పుస్తకముల నిర్మాణమును మనం చూడగలము. ఇందుకు కొన్ని ఉదాహరణలు చూద్దాము:

1. *ఎఫెసీ పత్రిక.* ఎఫెసీ పత్రికలో స్పష్టమైన విభజన కనబడుతుంది. గ్రంథంలోని మొదటి సగభాగం సిద్ధాంతమును చెప్తుంది (1–3 అధ్యాయములు): ఎఫెసీయులను రక్షించుటకు దేవుడు ఏం చేశాడు. రెండవ సగభాగం ఆచరణాత్మ విషయాలను గురించి చెప్తుంది (4–6 అధ్యాయములు): క్రైస్తవులు ఎలా జీవించాలి. దీన్ని యిలా కూడ చెప్పవచ్చు: మొదటి అర్ధభాగం "ఆజ్ఞానుసారమైనది" – దేవుడు చేసిన దాన్నిబట్టి క్రైస్తవులు ఏం చేయాలన్న విషయం. ఇక రెండవ అర్ధభాగాలను కలిపే వచనం 4:1లో కనబడుతుంది: "కాబట్టి మీరు పిలువబడిన పిలుపుకు తగినట్టుగా [మొదటి మూడు అధ్యాయముల అంశం] … నడుచుకొనవలెనని [ఆఖరి మూడు అధ్యాయముల అంశం] ప్రభువును బట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలుకొనుచున్నాను" (4:1–3). ఎఫెసీ పత్రికను వ్యాఖ్యానించువారు ఈ నిర్మాణమును పరిగణలో ఉంచుకోవాలి.

2. *ప్రకటన గ్రంథము.* ప్రకటన గ్రంథములో వివరించబడిన విషయాలన్నీ

ఇంతకుముందు జరిగాయని కొంతమంది భావిస్తారు. కానీ, “నీవు చూచిన వాటిని, ఉన్నవాటిని, వీటివెంట కలుగబోవు వాటిని ... గురించిన సంగతిని వ్రాయుము” అని 1:19వ వచనం చెప్తుంది. “ఇక మీదట జరుగవలసిన వాటిని నేను నీకు కనపరచెదను” అని ఒక స్వరము 4:1లో యోహానుతో చెప్తుంది. ఈ రెండు వాక్య భాగములనుబట్టి ప్రకటన గ్రంథము కాలమాన ప్రకారముగా కూర్చబడినదని అర్థమవుతుంది. ఇందులో ప్రస్తుత కాలపు (ప్రస్తుతం దీన్ని) మరియు భవిష్యత్ కాలపు (గ్రంథం వ్రాయబడిన కాలమునకు భవిష్యత్ కాలము) విషయాలున్నాయి. “ఈ సంగతులు తరువాత” జరుగబోవునాటి గురించి వాక్య భాగం చెప్తుంది. ప్రకటన గ్రంథమును చదువునప్పుడు ఈ విషయమును గుర్తుంచుకోవాలి.

3. *హెబ్రీ పత్రిక.* మరియొక ఉదాహరణ హెబ్రీ పత్రికలో కనబడుతుంది. హెబ్రీ పత్రికలో చిన్న చిన్న విభజనలున్నాయి. గ్రంథకర్త ఒక సిద్ధాంతిక విషయమును నిరూపించి దాని ద్వారా తన మొదటి పాఠకులు తప్పిపోకుండా నమ్మకస్థులైయుండునట్లు ప్రోత్సహిస్తున్నాడు. అలాగే హెబ్రీ పత్రికలో పెద్ద విభజన కూడా ఉంది. హెబ్రీయులకు 10:18లో గ్రంథకర్త ఒక ముక్తాయింపునకు వచ్చాడు. పాత నిబంధనను ఉపయోగించి, క్రొత్త నిబంధనలో ఇప్పుడు పాపమునకు క్షమాపణ ఉందని నిరూపిస్తున్నాడు. తరువాత ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాడు:

> సహోదరులారా, యేసు మన కొరకు ప్రతిష్ఠించిన మార్గమున, అనగా నూతనమైనదియు, జీవముగలదియు, ఆయన శరీరము అను తెరద్వారా యేర్పరచబడినదియునైన మార్గమున, ఆయన రక్తమువలన పరిశుద్ధ స్థలమునందు ప్రవేశించుటకు మనకు ధైర్యము కలిగియున్నది గనుకను దేవుని యింటిపైన మనకు గొప్ప యాజకుడున్నాడు. గనుకను మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును, నిర్మలమైన ఉదకముతో స్నానము చేసిన శరీరములు గలవారమునై యుండి, విశ్వాసవిషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి, యథార్థమైన హృదయముతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదుము. వాగ్దానము చేసినవాడు నమ్మదగిన వాడు గనుక మన నిరీక్షణ విషయమై మన మొప్పుకొనినది నిశ్చలముగా పట్టుకొందుము. కొందరు మానుకొనుచున్నట్టుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగ ఆలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కారములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచించింతము (హెబ్రీయులకు 10:19-25).

క్రీస్తు శ్రేష్ఠుడు అన్న సిద్ధాంతిక వివరణ మనకు పాపక్షమాపణయున్నది, మనము దేవుని సమీపించగలమన్న సత్యమును తెలియజేస్తుండగా, ఆ సత్యములు ఆచరణాత్మక ప్రోత్సాహమును యిస్తున్నాయి.

4. *రోమా పత్రిక.* రోమా పత్రిక ఎంతో చక్కగా కూర్చుబడింది. మొదటి పదకొండు అధ్యాయములు సైద్ధాంతిక విషయములను చెప్తుండగా, రోమీయులకు 12:1 యిలా చెప్తుంది, “కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును, దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను.” “కాబట్టి” అనుమాటను బట్టి పౌలు తన పత్రికలో మరో క్రొత్త అంశమును ప్రారంభిస్తున్నట్లు గ్రహించగలం.[1] “కాబట్టి ... దేవుని వాత్సల్యమునుబట్టి” అన్న వాక్యమును బట్టి ఇంతకు ముందు వరకు చెప్పబడిన విషయములను బట్టి పౌలు

తన పాఠకులను 12వ అధ్యాయం నుండి చెప్పబోయే సూచనలు, ఆచరణాత్మక సలహాలకు సిద్ధపరుస్తున్నట్లుగా మనం చూస్తున్నాము.

5. *ఫిలేమోను పత్రిక.* ఫిలేమోను పత్రిక సాహిత్యపరముగా నిర్మాణాత్మకమైనది.[2] ఫిలేమోను ఘనకార్యం చేయాలని పౌలు కోరుకుంటున్నాడు. ఒక ప్రాముఖ్య విషయంపై మరో ప్రాముఖ్య విషయన్ని చేస్తున్నాడు. తక్కువ ప్రాముఖ్య విషయం నుండి అధిక ప్రాముఖ్య విషయమును చెప్తూ ఫిలేమోను దాన్ని అనుసరించుచునట్లు ఒప్పించ ప్రయత్నం చేస్తున్నాడు.

6. *సువార్తలు.* సువార్తలు కొలమాన ప్రకారముగా ఏర్పాటు చేయబడ్డాయి. ఒక్కొక్క గ్రంథమునకు ప్రత్యేక విభజనలు ఉన్నాయి గాని, అన్నిటికి కలిపి సాధారణ నిర్మాణం ఒక్కటే కనబడుతుంది: యేసు జీవించాడు, అద్భుతాలు చేశాడు, బోధించాడు, సిలువ వేబడ్డాడు, పునరుత్థానుడయ్యాడు.

7. *అపొస్తలుల కార్యముల గ్రంథము.* అపొస్తలుల కార్యములు 1:8లో యేసు చెప్పిన ప్రకారం: “పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను [1–7 అధ్యాయములు], యూదయ సమరయ దేశములయందంతటను [8–12 అధ్యాయాలు] భూదిగంతములవరకును [13–28 అధ్యాయాలు] నాకు సాక్షులైయుందురు” అన్న వాక్యమును బట్టి ఇది ప్రాంతముల ప్రకారం విభజించబడుతుంది.

8. *ఆదికాండము.* ఆదికాండ గ్రంథమును అనేక విధములుగా విభజించవచ్చు. అయితే దైవావేశిత గ్రంథకర్త మనకోసం ఇదివరకే విభజించియుంచాడు. ఇందుకు అతడు, *toledoth,* అనే హెబ్రీ పదాన్ని వాడాడు. ఇది “తరములుగా” దాదాపు KJVలో 10 సార్లు వాడబడింది.[3] ఆదికాండమును వ్యాఖ్యానించునప్పుడు గ్రంథకర్త చేత ఇయ్యబడిన నిర్మాణమును పరిగణనలోకి తీసుకోవా*లి.*

9. *యోబు గ్రంథము.* యోబు గ్రంథములో స్పష్టమైన విభజన కనబడుతుంది. మొదటి రెండు అధ్యాయములు మరియు ఆఖరి అధ్యాయములు గద్య రూపంలో ఉన్నాయి. మధ్యలోనున్న 39 అధ్యాయములు పద్య రూపంలోనున్నాయి. దీన్ని దృష్టిలోనుంచుకుని గ్రంథమును మూడు భాగాలుగా విభజించవచ్చు. పూర్వాంతము, చర్చ మరియు ఆఖరి అంకము. యోబు గ్రంథమును అర్థం చేసుకోవాలంటే, గ్రంథంలోని అధికభాగమైన 39 అధ్యాయాలను విస్మరించకూడదు.

10. *యోనా గ్రంథము.* యోనా గ్రంథము దేనిగురించి చెప్తుంది? దీని జవాబు గ్రంథంలోని ఆఖరి అధ్యాయంలో, మొదట దేవుని మాటను యోనా ఎందుకు లెక్కచేయలేదోనన్న కారణంలో కనబడుతుంది. నీనెవె పశ్చాత్తాపము గురించి యోనా ప్రతిస్పందనను 4:1–3లో మనం చూస్తాము:

> యోనా దీని చూచి బహు చింతాక్రాంతుడై కోపగించుకుని – యెహోవా, నేను నా దేశమందుండగా, ఇట్లు జరుగునని నేననుకొంటిని గదా? అందువలననే నీవు కటాక్షమును జాలియును బహు శాంతమును అత్యంత కృపయుగల దేవుడవై యుండి, పశ్చాత్తాపపడి కీడు చేయక మానుదువని నేను తెలిసికొని దానికి ముందుగానే తర్షీషునకు పారిపోతిని. నేనిక బ్రదుకుటకంటె చచ్చుట మేలు; యెహోవా నన్నిక బ్రదుకనియ్యక చంపుమని యెహోవాకు

మనవి చేసెను.

యోనా ప్రకారం, అతడికి నీనెవె వెళ్ళడం ఇష్టంలేదు. ఎందుకంటే, ఒకవేళ అతడు అక్కడికి వెళేతే, ప్రజలు పశ్చాత్తాపడతారు అప్పుడు దేవుడు వారిని నాశనం నుండి తప్పిస్తాడు. కానీ యోనాకు నీనెవె నాశనం కావడం కావాలి. అయితే యోనా గ్రంథం బోధిస్తున్నదేమంటే, యోనా, ఇంకా చెప్పాలంటే ఇశ్రాయేలీయులందరూ దేవునివలె వారిని ప్రేమించాలి. వారు పశ్చాత్తాపపడాలని ఆశించాలి, వారు పశ్చాత్తాపం పడిన తరువాత ఆనందించాలి. దీనిని మనం ఎలా గ్రహించాము? గ్రంథ నిర్మాణము, అందులోని చివరి అంకమును బట్టి! చివరిలో చెప్పబడిన విషయమే గ్రంథకర్త చెప్పాలనుకుంటున్న విషయం.

ఈ పది ఉదాహరణలు ఖచ్చితమైనవి కాదు; అవి ఉదాహరణలుగా ఉన్నాయి. గ్రంథం మొత్తంగా ఏం చెప్తుందో గ్రహించిన తరువాత, గ్రంథం ఏవిధంగా నిర్ధరించబడిందో గ్రహించాక అది మనలను ప్రోత్సాహపరిచేదిగా ఉండాలి.

## గ్రంథంలో కనబడే నిర్మాణాలు

గ్రంథ నిర్మాణ విషయంలో మనకు కనబడే రెండవ "రకము," గ్రంథంలో*ఉండే* నిర్మాణాలు (గ్రంథ మొత్త నిర్మాణమునకు భిన్నంగా).

### గ్రంథంలోవుండే నిర్మాణాలను ఎలా కనుగొనవచ్చు

గ్రంథంలో ఉండే నిర్మాణాలను కనుగొనడానికి గ్రంథకర్త మనకోసం వదిలిన పద సంబంధ "సూచనలు" లేక "కీటుకులను" మనం గుర్తించాలి. ఎటువంటి సూచనలు మనకు కనబడతాయి? ఒక వాక్య భాగమును నిర్మించుటకు గ్రంథకర్తవాడే రెండు పద్ధతులను ఇక్కడ చూడండి.

1. *ముఖ్య పదాలు లేదా ముఖ్య వాక్యములను పదే పదే తిరిగి చెప్పడం.* ముఖ్య పదాలు లేదా వాక్యములను వాడడం గురించిన ఉదాహరణ ప్రసంగి గ్రంథములో కనబడుతుంది. ఈ గ్రంథం ఎందుకింత విచార వాదముగానున్నదన్న సమస్యకు పరిష్కారము ఈ గ్రంథంలో దాదాపు 30 సార్లు చెప్పబడిన మాటలో కనబడుతుంది. అది, "సూర్యుని క్రింద" అనే మాట. సూర్యుని క్రింద ఉండే అనుభవం అనగా, దేవునికి దూరంగా, ఈ లోకంలో ఉన్నదంతయు వ్యర్థము అన్న అర్థంలో ఇది వాడబడింది. మరియొక ఉదాహరణ 1 మరియు 2 రాజుల గ్రంథములలో కనబడుతుంది. ఆ రాజు మంచివాడా లేక చెడ్డవాడా అన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నాడు.[4] మూడవ ఉదాహరణ న్యాయాధిపతుల గ్రంథములో కనబడుతుంది. న్యాయాధిపతులు 17-21 వాక్య భాగంలో "ఆ దినములలో ఇశ్రాయేలు వారికి రాజు లేడు" అన్న మాటను మూడుసార్లు గ్రంథకర్త పేర్కొన్నాడు (న్యాయాధిపతులు 18:1; 19:1; 21:25). ఈ అధ్యాయాలలో అతడు వ్రాసిన దానిని గ్రంథ ముఖ్య వచనమునకు సంబంధించి యుండాలని గ్రంథకర్త ఆశించాడు.[5]

2. *"కూర్పు"* (*inclusio*) *అని పిలువబడే పద ప్రయోగమును వాడడము.* Richard N. Soulen ప్రకారము "కూర్పు" అన్న పదప్రయోగం లేఖనాలలో కనబడుతుంది. "ఇక్కడ మొదట వాడబడిన పదం లేదా చెప్పబడిన అంశం, అదేవిధంగా లేదా మరో అర్థంలో చివరిలోనూ వాడబడుతుంది" అని దీన్ని నిర్వచిస్తున్నారు.[6] ఆమోసు 1:3-5లో

ఒక ఉదాహరణ కనబడుతుంది. దమస్కు మీద శిక్షను గురించి చెప్పునప్పుడు, "యెహోవా సెలవిచ్చుచున్నాడు" అన్న మాట మొదటిలోనూ, చివరిలోనూ చెప్పబడింది. యెహెజ్కేలు 18:25-29లో మరో ఉదాహరణ కనబడుతుంది. 25 మరియు 29 వచనాల్లోనూ "నా మార్గము న్యాయమే మీ మార్గమే గదా అన్యాయమైనది" అన్న మాట కనబడుతుంది. మార్కు సువార్తలోనూ ఇదే పదప్రయోగం కనబడుతుంది, "దేవుని కుమారుడైన యేసు క్రీస్తు సువార్త ప్రారంభము" (మార్కు 1:1) అని సువార్త ప్రారంభమై, చివరిలో సిలువ దగ్గర యేసును గురించి రోమా సైనికుని సాక్ష్యం చెప్పబడింది. "నిజముగా ఈ మనుష్యుడు దేవుని కుమారుడే" (మాక్కు 15:39). ఈ విధంగా మార్కు తన సువార్త ద్వారా చెప్పాలనుకున్న సందేశాన్నే చెప్పాడు.

**గ్రంథంలో ఉండే నిర్మాణాలను కనుగొనడంలో ఏమేముంటాయి?**

1. *కుల్లప్తంగా చెప్పాలంటే, నిర్మాణమును కనుగొనడం అంటే, మనం వ్యాఖ్యానించబోతున్న వాక్యభాగం లేదా అధ్యాయమును రూపరేఖ చేయడం.* ఖచ్చితమైన విభజన అవసరం లేదు. ఒక వాక్య భాగమును విభజన చేయడం కుదరనప్పుడు, గ్రంథకర్త ఒకదాని తరువాత మరొకటి ఎలా చెప్తున్నాడన్న విషయాన్ని గ్రహించండి. ఉదాహరణకు, కీర్తన 19లో కీర్తనాకారుడు మొదటి దేవుని కార్యాలను వివరిస్తున్నాడు (1-6 వచనాలు), తరువాత దేవుని వాక్యమును స్తుతిస్తున్నాడు (7-11 వచనాలు). చివరిగా వీటికి మానవుడు ఎలా ప్రతిస్పందిస్తాడో చెప్తున్నాడు (12-14 వచనాలు).

కొన్నిసార్లు, ఒక వాక్య భాగమును విభజించడం సాధ్యపడుతుంది. ఒక వాక్య భాగమును ఎలా విభజించాలన్న విషయమై 1 కొరింథీయులకు 15వ ఆధ్యాయపు నిర్మాణమును చూడండి. 1 కొరింథీయులకు 15వ అధ్యాయమును చదివితే ఇది పునరుత్థానం గురించి చెప్తుందని సులభంగా అర్థమవుతుంది. పునరుత్థానం గురించి ఇది ఏమని చెప్తుంది? పునరుత్థానం లేదన్న సాధారణ అభిప్రాయమునకు సరియైన సమాధానాన్ని యిస్తుంది (15:12).

ఒక అధ్యాయమును విభజించడం వలన కలిగే ఫలితములను ఇక్కడ క్లుప్తంగా చూద్దాము. పునరుత్థానం లేదన్న వాదము అసత్యవాదమని, ఇందుకు ప్రతిస్పందిస్తూ, మొదటిగా, కొరింథీయులు ఏమని బోధింపబడ్డారు, వారు ఏమని నమ్ముతున్నారు అన్న విషయమును మాట్లాడుతున్నారు. ఒకవేళ సాధారణ పునరుత్థానం లేకపోతే, క్రీస్తు పునరుత్థానుడు అయ్యేవాడు కాదని, క్రైస్తవ్యం, అర్థరహితం అయ్యేదని, క్రైస్తవులు వ్యర్థులుగా ఉండేవారని చెప్తున్నాడు. రెండవదిగా, క్రీస్తు పునరుత్థానుడయ్యాడని, ఆయన పునరుత్థానం సాధారణ పునరుత్థానమునకు నిశ్చయత బలమును చేకూరుస్తుందని చెప్తున్నాడు. మూడవదిగా, అతడు తన పనులు వారి ఆచారముల ప్రకారం పునరుత్థానం ఉందని తార్కికంగా చెప్తున్నాడు. వారు పునరుత్థానం కొరకు ఎదురుచూడనట్లుగా వారెందుకు ప్రవర్తించారు? నాల్గవదిగా, చనిపోయినవారు ఎటువంటి శరీరమును పొందుకుంటారో ఊహించడం కష్ట సాధ్యము కాబట్టి అసలు పునరుత్థానమే లేదు అన్న వాదమునకు అతడు సమాధనాన్ని యిస్తున్నాడు. చివరిగా అతడు ఈ మాటను ఈ వాక్యమునకు ఒక ఆచరణాత్మక జవాబును యిస్తూ అధ్యాయమును ముగిస్తున్నాడు: "కాగా, నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థముకాదని యెరిగి స్థిరులును, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని

ఆసక్తులునైయుండుడి" (15:58).

1 కొరింథీయులకు 15లోని ఈ వివరణను మనం అంగీకరించినా, అంగకరించకపోయినా, మనం అర్థంచేసుకోవాలనుకున్న వాక్యభాగమునకు ఈ పద్ధతిని అనుసరించడం వలన సులభంగా దానిని గ్రహించవచ్చు.

2. *అంతేగాకుండా, నిర్మాణమును కనుగొనడమంటే, అందులో గ్రంథకర్త తను చెప్తున్న విషయాన్ని చెప్పేందుకు క్రమబద్ధపర్చిన సూత్రములను గురించిన వివరాలను నమోదు చేసుకోవడం ఉంటుంది.* ఇందుకు తగిన ఉదాహరణ ఆమోసు గ్రంథంలో కనబడుతుంది ఆమోసు 1 మరియు 2 అధ్యాయాలలో ఆమోసు ఒకే విషయాన్ని ఎనిమిది సార్లు చెప్తున్నాడు: "దమస్కు మూడుసార్లు నాలుగుసార్లు చేసిన దోషములను బట్టి నేను తప్పకుండ దాని శిక్షింతును" (1:3). ఆమోసు ఏమని చెప్తున్నాడు? "మూడుసార్లు, నాలుగుసార్లు" అంటే అర్థం ఏమిటి? ఆమోసు యిలా చెప్తున్నాడు: "మూడుసార్లు సరిపోతుంది; నాలుగుసార్లు అనేది ఎంతో ఎక్కువ." ఈ సందర్భంలో నాలుగు సార్లు ఆరోపనలు అంటే, దేవుని శిక్షణు పొందుటకు అది చాలు అని అర్థము.

ఎందుకు ఆమోసు ఆదే విషయాన్ని ఎనిమిదిసార్లు చెప్తున్నాడు? రాజ్య విభజన సమయంలో ఆమోసు ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలునకు పంపించబడ్డాడు. మొదటి ఏడు ప్రవచన తీర్పులు ఇశ్రాయేలు చుట్టుప్రక్కల దేశములకు సంబంధించినవి.[8] ఏడవది యూదా దేశము అనగా ఇశ్రాయేలు దేశమునకు సోదరియైన దేశమునకు వ్యతిరేకంగా చెప్పబడింది. ఈ ప్రవచన సందేశమును మొదటిగా, చదివిన/వినిన వారి మీద దీని ప్రభావం ఎలా ఉండి యుంటుంది? వాక్య భాగం చివరకు నడిపిస్తుంది. ఇశ్రాయేలు దేశమునకు పొరుగున ఉన్న దేశముల మీదికి శిక్ష రావడం అనే సందేశమును విన్న ఇశ్రాయేలువారు ప్రవక్త సందేశమును విన్న వెంటనే "ఆమేన్!" అని ఆనందముతో అని యుంటారు. అప్పుడు ప్రవక్త వారివైపు తిరిగి, "*ఇశ్రాయేలు* మూడుసార్లు నాలుగుసార్లు చేసిన దోషమునుబట్టి నేను తప్పకుండా *దానిని* శిక్షింతును ..." (2:6; నొక్కి చెప్పింది నాది) అని అనగానే, తమ దేశం ఇతర దేశముకంటే తక్కువదేమీ కాదన్న నిజాన్ని గ్రహించునట్లు బలవంత పెట్టబడ్డారు. ఇతర దేశములు శిక్షింపబడుతున్నాయన్న వార్త విని వారు ఆనందించియుంటారు. ఇప్పుడు వారి ఆనందం దుఃఖముగా మారింది. వారి దేశంకూడా శిక్షనొందబోతుందన్న వార్త వారికి మింగుడు పడనిదిగా ఉండియుంటుంది.

వ్యాఖ్యాన విషయానికి వస్తే, ఆమోసు ఉపయోగించిన పద ప్రయోగములను బైబిలు విద్యార్థులు పరిగణనలోకి తీసుకోవాలి.

3. *నిర్మాణమును కనుగొనునప్పుడు. అందులో భాగంగా ఒక కథ లేదా వృత్తాంతమును వ్యాఖ్యానించునప్పుడు, అందులోని ఎత్తుగడ ఎలా ఉందో చూడాలి.* "ఎత్తుగడ" అనేది క్రొత్తగా కనిపెట్టడం కాదు. ప్రజలు కథలు చెప్తున్నప్పుడు, అందులో వారు ఎన్నో విధాలను ఉదహరిస్తుంటారు. ఈ విధానాలలో ఒక రకం ఎత్తుగడను గమనించడం. అయితే మనకూ ఎత్తుగడ గురించి ఆందోళన పడనక్కర్లేదు గాని, అది గ్రంథకర్త ఉద్దేశమును ఎలా చెప్తుందోనని గమనించాలి.

ఉదాహరణకు, ఎస్తేరు గ్రంథం దేని గురించి చెప్తుంది? ఇది ఒక సమాంత కథను చెప్తుంది. ఇందులో మనం గమనించే ఎత్తుగడ సులభంగానే అర్థమవుతుంది. ప్రాథమికంగా,

ఈ కుట్ర లేదా ఎత్తుగడలో కుట్రదారుడు హామాను. యూదులను నాశనం చేయడానికి ఇతడు కుట్రపన్నగా అది హెబ్రీ యువతియైన ఎస్తేరు వలన చెడగొట్టబడింది. ఈ పుస్తకం ఏమని చెప్తుంది? యూదులు దేవుని ప్రజలు కాబట్టి వారిని నాశనం చేయ ప్రయత్నించిన వారు నాశనం అయ్యారు. ఎస్తేరు గ్రంథమును అందులోని వాక్యభాగమును అర్థంచేసుకోవాలంటే ఈ ఎత్తుగడను గ్రహించాలి.

### ముగింపు

వాక్య నిర్మాణం మరియు విభజన నిమిత్తం ఇతర వనరులు లేదా ఉపకరణాల సహాయం తీసుకోండి. మీరు మాట్లాడాలనుకున్న వాక్య భాగం గురించి ఇతరులు వెలిబుచ్చిన నిర్మాణ క్రమమును గమనించండి. అయితే ఇంతకు ముందే మనకు మనముగానే స్వయంగా నిర్మాణాలను కనుగొనడం ఉత్తమం. పెద్ద నిర్మాణములను చూచునప్పుడు, కొన్ని ప్రాథమిక ప్రశ్నలను మనం వేసుకోవాలి. మొదటిగా, గ్రంథకర్త గ్రంథంలో మొత్తంగ చెప్పదల్చుకున్న విషయం ఏమిటి? రెండవదిగా, దాన్ని అతడు ఎలా చెప్తున్నాడు? అంటే, తన సందేశం తెలియజేయుటకు తన సమాచారాన్ని అతడు ఎలా కూరుస్తున్నాడు? ఈ ప్రశ్నలకు సమాధానమిచ్చిన తరువాత, నిర్దిష్ట వాక్య భాగం యొక్క చిన్న చిన్న నిర్మాణాలను పరిశీలించండి. ఒక వాక్యభాగాన్ని విజయవంతముగా వ్యాఖ్యానించాలంటే, ఈ ప్రశ్నలకు మనం సమాధానమివ్వాలి.

---

### 1 కొరింథీయులకు 15: "పునరుత్థానము" యొక్క వాక్య నిర్మాణము

I. సువార్త ప్రకటనలో పునరుత్థానము ఒక ప్రాముఖ్య అంశము.
  A. కొరింథీయులు సువార్తను విన్నారు (1, 2 వచనాలు).
  B. వారు విన్న సువార్తలో ఈ విషయాలున్నాయి ("మొదటిగా"):
    1. మన పాపము నిమిత్తం క్రీస్తు చనిపోయాడు (3 వచనం).
    2. క్రీస్తు సమాధి చేయబడ్డాడు (4 వచనం).
    3. మూడవ దినమున క్రీస్తు లేపబడ్డాడు (4 వచనం).
    4. క్రీస్తు వీరికి ప్రత్యక్షమయ్యాడు:
      a. కేఫా (5 వచనం).
      b. పన్నెండు మందికి (5 వచనం).
      c. ఐదువందలకు ఎక్కువైన సోదరులకు (6 వచనం).
      d. యాకోబునకు (7 వచనం).
      e. అపొస్తలులకు (7 వచనం).
      f. పౌలునకు (8–10 వచనాలు).
  C. పౌలు బోధించినది, కొరింథీయులు నమ్మినది ఇదే (11 వచనం).

II. మృతుల పునరుత్థానమును తిరస్కరిస్తే, క్రీస్తు పునరుత్థామును కూడా తిరస్కరించినట్లే[9] (12, 13 వచనాలు).

A. పునరుత్థానము లేకపోతే, క్రీస్తు పునరుత్థానుడూ కానట్లే, అప్పుడు సువార్త ప్రకటన వ్యర్థమవుతుంది.
   1. క్రీస్తు పునరుత్థానుడు కాకపోతే, పౌలు సువార్త ప్రకటన వ్యర్థమయ్యేది (14 వచనం).
   2. క్రీస్తు లేపబడకపోతే, మనమింకనూ పాపములోనే యున్నాము (14 వచనం).
   3. క్రీస్తు పునరుత్థానుడు కాకపోతే, అపొస్తలులు దేవుని విషయమై అబద్ధ సాక్షులుగా ఉండేవారు (15 వ.).

B. మృతులు లేపబడకపోతే, క్రీస్తు కూడ లేపబడలేదు. అప్పుడు క్రైస్తవులు కూడ వ్యర్థులే! (16 వచనం).
   1. క్రీస్తు లేపబడకపోతే మన విశ్వాసము వ్యర్థము (17 వచనం).
   2. క్రీస్తు లేపబడకపోతే, మనమింకనూ పాపములోనే యున్నాము (17 వచనం).
   3. క్రీస్తు లేపబడకపోతే, క్రీస్తునందలి మృతులు నశించిపోయేవారు (18 వచనం).
   4. క్రీస్తు లేపబడకపోతే, ఈ జీవితంలోనే నిరీక్షణ కలిగి, ఇతరుల కంటే దౌర్భాగ్యులమైయుండేవారము (19 వచనం).

III. నిజానికి క్రీస్తు మృతులలోనుండి లేపబడ్డాడు (20 వచనం).

A. ఆయన పునరుత్థానం వేదాంతపరంగా అవసరమైనది.
   1. ఆదాము చేసిన దానిని తీసివేయుటకు క్రీస్తు లేపబడాల్చివచ్చింది.
      a. ఆదాము ద్వారా మరణం రాగా, క్రీస్తు ద్వారా పునరుత్థానం వచ్చింది (21 వచనం).
      b. అందరూ ఆదాము ద్వారా మరణం పొందగా, క్రీస్తు ద్వారా పునరుత్థానం పొందుచున్నారు (22 వచనం).
   2. క్రీస్తు మృతుల పునరుత్థానమును సాధ్యపరచారు.
      a. లేపబడువారిలో క్రీస్తు ప్రథమ ఫలము (23 వచనం).
      b. ఆయన వచ్చినప్పుడు ఇతరులు కూడ లేపబడతారు (23 వచనం).
         (1) అప్పుడు ఆయన రాజ్యపాలన చేయును (24, 25 వచనాలు).
         (2) పునరుత్థానం ద్వారా చివరి శత్రుత్వం అయిన మరణమును ఆయన జయించుతాడు (26 వచనం).
         (3) కుమారుడు దేవునికి లోపరచబడతాడు (27, 28 వచనాలు).

B. పునరుత్థానమునకు పరిశుద్ధాత్మ చర్యలే ఆనవాలు
   1. మృతుల కొరకై బాప్తిస్మము పొందువారు పునరుత్థానం గురించి

సాక్ష్యమిస్తున్నారు (29 వచనం).

2. పౌలు యొక్క జీవితమే పునరుత్థానమునకు ఒక సాక్ష్యము (30-32 వచనాలు).
3. క్రైస్తవులు లోకానుసారముగా జీవించుటకు తిరస్కరించడం అనేది వారి పునరుత్థానము సాక్ష్యము (32-34 వచనాలు).
   a. పునరుత్థానం వలన క్రైస్తవులు తాము ఇతరులకంటే విభిన్నమైన వారిమని చెప్తున్నారు (33 వచనం).
   b. కొంతమంది నీతి ప్రవర్తన కలిగి జీవించుటలేదు (34 వచనం). (పునరుత్థానం లేకపోతే మనం ఎలా జీవించినా ఫర్వాలేదు.)

IV. పునరుత్థాన దేహ స్వభావ వివరణ[10] (35 వచనం).

A. పునరుత్థాన దేహం భిన్నంగా ఉంటుంది.

1. పునరుత్థానంలో ఏం జరుగుతుందో గమనించుటకు ఉదహరణగా, విత్తనం విత్తినప్పుడు ఏం జరుగుతుందో చూద్దాము.
   a. విత్తనం చనిపోయినప్పుడు మాత్రమే ప్రాణం పోసుకుంటుంది (36 వచనం).
   b. మనం విత్తడము, తరువాత కలిగే ఫలితము భిన్నంగా ఉంటుంది (37-41 వచనాలు).
      (1) విత్తనము, మొక్కవంటిది కాదు (37, 38 వచనాలు).
      (2) దేవుడే ప్రతి దానికి విభిన్న శరీరమును యిస్తున్నాడు (39-41 వచనాలు).
2. క్రీస్తు అదేవిధంగా, పునరుత్థానములో విత్తబడినది (మృత దేహం) ఫలము కంటే భిన్నముగా ఉంటుంది (42-44 వచనాలు).
   a. క్షయమైనది - అక్షయమైనది.
   b. ఘనమైనది - మహిమకరమైనది.
   c. బలహీనమైనది - బలమైనది.
   d. ప్రకృతి సంబంధమైనది - ఆత్మ సంబంధమైనది.

B. నూతనదేహం ఆత్మ సంబంధమైన దేహం.

1. ప్రకృతి సంబంధ దేహం యున్నట్లగానే, ఆత్మ సంబంధమైన దేహం కూడ ఉంటుంది (44 వచనం). ఇది క్రీస్తు మరియు ఆదాము విషయంలో స్పష్టమైయుంది.
   a. మొదటి ఆదాము దీవించు ప్రాణి కాగా, కడపటి ఆదాము జీవింపచేయు ఆత్మ (45, 46 వచనాలు).
   b. మొదటి ఆదాము భూ సంబంధికాగా, కడపటి ఆదాము పరలోక సంబంధి (47, 48 వచనాలు).
2. రెండవ ఆదాము స్వభావమును మనం కలిగియుండాలి (49 వచనం).

V. లేపబడినవారు అక్షయులు, అమరులు.
   A. వారు అక్షయులుగావలసిన అవసరం ఉంది (50 వచనం).
   B. అక్షయతకు మార్పు చెందాలి.
      1. ఎప్పుడు? కడవరి బూర మ్రోగగానే (51, 52 వచనాలు).
      2. ఏం జరుగుతుంది?
         a. మృతులు అక్షయులై తిరిగిలేస్తారు (52 వచనం).
         b. సజీవులు మార్పుచెందుతారు (52 వచనం).
      3. ఎందుకు? ఎందుకంటే ఈ మార్పు అవసరం (53 వచనం).
   C. ఇది జరిగినప్పుడు మరణం ఓడిపోతుంది.
      1. వ్రాయబడిన రీతిగా ఇది జరుగుతుంది (54–56 వచనాలు).
      2. క్రీస్తు గెల్చిన విజయంగా ఇది ఉంటుంది (57 వచనం).

VI. పునరుత్థానం నిశ్చయం కాబట్టి. మనం అక్షయులము అవుతాము కాబట్టి, ప్రభువు పనిలో స్థిరులుముగా, అసక్తిగా ఉండాలి (58 వచనం).

---

సూచనలు

[1]"కాబట్టి" అన్న మాట ఉన్నప్పుడు అక్కడ ఆగి అది అక్కడ ఎందుకు ఉందో చూడాలి అని ఒకరు అన్నారు. [2]"అలంకారి-కం" అనేది "బోధనా చాతుర్యముగా" చెప్పవచ్చు. ఫిలేమోను గ్రంథము "వాక్యాలంకార క్రమములో" వ్రాయ బడింది. అంటే ఇది పాఠకులకు బోధనా రీతిలో, ఒప్పించే రీతిలో ఉంటుంది. [3]చూడండి ఆదికాండము 2:4; 5:1; 6:9; 10:1; 11:10; 11:27; 25:12; 25:19; 36:1; 37:2. [4]ఉదాహరణకు చూడండి 2 రాజులు 12:1–3; 13:1–3, 10–13. [5]ఈ మాట న్యాయాధిపతుల గ్రంథం చివరి భాగంలో కనబడుతుంది. ఇది గ్రంథం యొక్క చివరి అంకముగా ఉంది. కాబట్టి "ఇశ్రాయేలునకు రాజులేడు" అన్న మాటను గ్రంథ ఉద్దేశంగా చెప్పవీలులేదు. [6]Richard N. Soulen, *Handbook of Biblical Criticism,* 2d ed., rev. and aug. (Atlanta: John Knox Press, 1981), 94. [7]Ibid., 40. [8]ప్రవక్త దమస్కు (సిరియా లేదా ఆరాము), గాజా (ఫిలిష్తియా లేదా ఫిలిష్తియుల దేశం), శూరు, ఏదోము, అమ్మోను, మోయాబు మరియు యూదుల మీద శిక్షను ప్రవచించాడు. [9]మృతుల పునరుత్థామును తిరస్కరించినప్పుడు క్రీస్తు పునరుత్థానమును అంగీకరించడం భావ్యం కాదు. కొంతమంది క్రీస్తు పునరుత్థానమును గాక, సాధారణ పునరుత్థానమును తిరస్కరిస్తారు. [10]పునరుత్థానులైన వారి దేహ స్థితిని గురించిన ప్రశ్నలకు సమాధానమివ్వడం కష్టం కాబట్టి పనరుత్థానం లేదు అని వాదించడం కుదరదు.